
శ్రీ పి. [illegible]



# బోల్తా

అదృష్టమువల్ల మనిషి పైకొస్తాడనిగాని పేరు ప్రఖ్యాతులు సంపాదించుకొంటాడన్నమాట నూరుచెప్పండి వేయిచెప్పం సుతలాం శర్మకి గిట్టదు ఆ మాటలు మాట్లేడువారు వట్టి మూర్ఖులని సోమరిపోతులని అతనికి గట్టి నమ్మకం స్వశక్తియదు గట్టి నమ్మకం సమయోచిత వాగ్ధాటి ఉన్నట్లయితే నిరాఘాటంగా మనిషి చలామణి అవటానికి ఏ అభ్యంతరం ఉండదని శర్మ దెబ్బకొట్టి చెప్తాడు

నాలుగు నెలల క్రిందట నాగారంపాడు లో నాగభూషణ శర్మ అనే వ్యక్తి అమాంతంగా శర్మ జర్నలిస్టు అని మదరాసులో వ్యవహరిస్తాడని ఎ జ్యోతిష్కుడు శర్మకి చెప్పలేదు గదా కనీసం ఏ వారఫలితాలలోకూడ ఈ వార్త కన్పించలేదు ఏ విషయమైన సరే తెలియనీ తెలియకపోనీ తడుముకోకుండా దబాయించి చెప్పడంలోనే తనకి ఒక అద్భుతశక్తి ఉందనీ అ దులోనే అతని జీవిత రహస్యం ఉందనీ శర్మ అభిప్రాయం బి ఎలు యమ్మేలు ప్యాసయిన విద్యాధికుల్లో చాలామంది ఈ ఒక్క గుణలోపమువల్ల తమ భవిష్యత్తుని పాడు చేసుకుంటున్నారని అనేకసారులు అతను సంపాదకీయాల్లో వ్రాశాడు ఉపన్యాసాలు యిచ్చినచోట్లల్లా ఆ విషయాన్ని నొక్కి చెప్పాడు కాని ఒక్కరూ విని బాగుపడ్డ పాపాన్న పోలేదు క్రీస్తు వాక్యాలకు మనుధర్మశాస్త్రాలకు మోజెస్ నీతి వాక్యాలకు పట్టినగతే తన వాక్యాలకు పట్టిందనుకున్నాడు ప్రజా బాహుళ్యముమాట అటుంచి ఆ బావమరిది సూరిగాడికి ఏం పొయ్యేకాలమువచ్చింది రోజుకు 4 లేక 5 సార్లు కాఫీ పట్టిస్తూ గోల్డు ఫ్లేక్ ధూమంతో ఎడ్గార్ వేలెస్ నవలలు ఏడుస్తాడుగాని గదివిడిచి బయటకురాడు ఊరు విడవటంమాట అటుంచి అనంతమైన జీవకోటి రాసులకి వీడి బి ఎ డిగ్రీ కండ్లు మిరుమిట్లు గొల్పించి గొప్ప ఉద్యోగాన్ని వీడి కాళ్లదగ్గరకు తీసికొచ్చి పడేస్తుందనుకొంటున్నాడు జీవకోటిమాట ఎట్లా ఉన్నా కనీసము వీడింట్లో కాపురమున్న ప్లీడరు గుమాస్తా వెంకట్రావుకు గూడ వీడి బి ఏ తో నిమిత్తము లేదు

మూడవ ఛాన్సులో స్కూల్ ఫైనల్ ప్యాసయినతను సంభందం మొదలియార్ దృష్టిలో విద్యావంతుడుగాను సాటిలేని పాండితీ గిరిమగలవాడిగను పత్రికా నిర్వహణ దక్షతయ దత్వీయ కౌశీలుడుగాను గోచరించడానికి వెనుకాడని తన సమయో చిత వాగ్ధాటి కాక మరేమిటి ?

*　　　*　　　*

కళాసాగరం ప్రధమసంచిక వెలువడుతుందనగానే శర్మ బుర్రలో అనేక ఊహలు రేకెత్తినాయి సినీమా తారలు కాలేజీ లేడీ స్టూడెంట్సు సంఘం లోని అధునాతన స్త్రీలు అనేక మంది ఆ స చిక అందం చూచి కథలు అన్నీ చదివి సంపాదకుని అభినందిస్తూ లేఖలు వ్రాసినట్టు కలలు గన్నాడు భూలోక స్వర్గమని భ్రమించే హాలీవుడ్‌లో అనేకమంది తారలు జర్నలిస్టుని ప్రేమి చి భర్తలకు విడాకులిచ్చినట్లు కూడ ఎరుగున్నాడు పత్రిక చదువగానే ఇంత చక్కని పత్రిక వెలువరి చిన సంపాదకుని రూపము ఊహించుకొనటము కలుసుకొనటాన్కి శ్రమపడి అనేకసార్లు విఫలులవడం తుదకు విసిగి వేసారడం అకస్మాత్తుగా విందులో మిత్రునిద్వారా ఫలానా స పాదకులని తెలిసకొని పరిచయం కలగడం దీర్ఘ సంభాషణ తప్పక యింటికి రావాలిసుమండి ఎదురుచూస్తుంటాను అంటూ విడిపోవడం మరునాడు ఉదయంన సరిగా వెళ్ళడం క్రమంగా పరిచయం ప్రేమగా మారడం వివాహం సంచికలో సంపాదకుని వివాహ చిత్రం

ఈ ఊహలతో శర్మ ఆడపిల్లల కాలేజి ఎదురుగా ఉన్న బీచి దగ్గరకు వచ్చాడు సీతాకోక చిలకల్లాగ బటాని గింజలలాగ తళ తళ మెరిసే చీరలతో జిగ బిగ నడకలతో వెలిగే ఆ సమూహాన్ని చూడగానే శర్మకు ఆశ కలిగింది వీళ్ళే తన ముఖ్యమైన పాఠకులనుకున్నాడు అకస్మాత్తుగా తన చిన్ననాటి స్నేహితురాలు కమల జ్ఞాపక మొచ్చింది కమలక్కడుందేమోనని కళ్ళు చిల్లులు పడేటట్టు వెతికాడు కళ్లజోళ్లు చప్పి దవడలు ఊచమడమలతో వాళ్ళు రాజకీయ చర్చలు

చేస్తున్నారు సంఘములో పై అంతస్థులో నున్నామని భ్రమి చి విర్రవీగే భారత నారీమణుల ఆకారాలు మికి మౌస్ చిత్ర ములకు సరిపోతున్నాయి వెనుకాల వీరికి తీసిపోని కాలేజీ స్టూడెంట్ల మూక వాళ్ళ సంభాషణ బట్టి వాళ్ల అరవమేళము అని గ్రహించాడు కమల కాలేజిలో రెండో స వత్సరం చదువు తుందని ఎగ్మూరులో నివాసమని గ్రహించేసరికి రేషన్ షాపులో కిరసనాయిలు తీసుకొచ్చినంత ముఖమయింది శర్మకి

* * *

సంపాదకుని అభివందనములలో అనే వాక్యాలతో బల్లమీద పత్రిక చూసేటప్పటికి కమల కేమీ బోధపడిందికాదు శర్మ అనే వ్యక్తితో పరిచయమున్నట్లు ఎక్కడ తట్టలేదు మనిషిని చూస్తే జ్ఞాపకము వస్తుందేమో అనుకున్నది

తన బుద్ధి సూక్ష్మతనంతా ఉపయోగించి dress చేసకొని అద్దము ముందు నుంచున్నాడు శర్మ అతని ప్రతిబి బము చాలా అందముగా ఉన్నట్లు కన్పించింది లాల్చీ బెంగాలీ పంచ కట్టు చక్కని కళ్ళద్దాలు అతని అందానికి నూత్న శోభ తెచ్చాయనుకున్నాడు క్రాపు ఎరగ్గా ఉండాలి అనే యోచన అతనికి అరగంట శ్రమ కలిగి చి చి అఖరకు విసిగి హైరోడ్డు క్రాపు దువ్వాడు ఎ తో బాగు దని పించింది మనస్సు చికాకుతో చేసిన పనులు ఒక్కప్పుడు ఎ త బాగుంటాయో ఆ దినము అతనికి గ్రాహ్యమయి ది

బస్సులో ఎక్కి బయలుదేరాడు ఎగ్మూరుకు గుమ్మములో అడుగు పెట్టగానే కమల గుర్తించి లోపలికి ఆహ్వానించింది

నమస్తే అన్నాడు శర్మ

నమస్తే రండి అన్నది కమల

చాలా శ్రమ కలిగిస్తున్నాను పత్రిక ఎట్లావుందో మీ అభిప్రాయము తెలిసికోవాలని ఉంది అంటూ టోపీ లోకి దిగాడు బల్లమీద కవరు విప్పని సంచిక అతనిని తొంగి చూస్తూంది

క్షమించండి చాలా పనిగా ఉండి యింకా చదువలేదు మీ సంచికకు లోటేమిటి ఉంటుందిలెండి అంది కమల

లోటుపాట్లు మీలాంటివాళ్ళు తీర్చాలి సంఘములో కుళ్ళి పోయిన ఆచారాలను వేరుపురుగు లాంటి నాశనకరమైన కట్టు బాట్లను పెకలించి సర్వతోముఖమైన వికాసము కలిగించాలంటె నా ఒక్కడి చేతకాదు మీలాంటి విద్యాధికులైన నారీమణులనే చేయూత సహాయము అర్థిస్తున్నాను అన్నాడు ఇంకా ఏవేవో మాట్లాడా లనుకున్నాడు ఇంతలో తన స్నేహితుడు లా కాలేజి విద్యార్థి మోహనరావు లోపలినుంచి వస్తున్నాడు

ఏమోయ్ ! మోహన్ ఎట్లా ఉన్నావు అంటూ శర్మ పలుక రించాడు మోహన్‌ని ఎరుగున్నారా అంది కమల

ఎంతమాట ప్రాణ స్నేహితులం చిన్నప్పుడు ఎంతో అన్యోన్యంగా ఉండేవాళ్ళము

"మోహన్ అని పిలువగానే తిరిగి మోహన్ లోపలికి వెళ్లాడు

వెంటనే శర్మ అందుకున్నాడు మోహన్ వివాహం పల్లెటూళ్ళో జరిగింది మోటబళ్ళమీద ఎంతో కులాసాగా కబుర్లు చెప్పుతూ వెళ్ళాము ఆ మామగారు వాళ్ళు వట్టి పల్లెటూరు రైతులు ఊళ్లో దిగగానే మాకు బ్రహ్మరథముపటారు మోహన్ బావమరిదిని మేము పెట్టిన తిప్పలు యింత అంతగావు మాలో ఒకడికి ఆడవేషము వేయించి ఆ బావమరిదిగాడితో రాత్రి 12 ఘంటలనుంచి తెల్లవారే వరకు జరిపిన భాగోతము తల్చుకుంటే ఇప్పటికి పొట్ట ఉబ్బిపోతుంది

కమల ఈ మాటలకు విపరీతంగా నవ్వింది శర్మ అవిష యాన్ని గురి చే యింకా మాట్లాడటం మొదలు పెట్టాడు ఆ విషయం చెప్పుతున్నకొలది కమలకు నవ్వు ఆగడం లేదు తను మాట్లాడుతుంటే ఎంత ఇంపుగా ఉంటుందో శర్మకి యిప్పుడు తెలిసింది

శర్మ బయటకు వచ్చేటప్పటికి గడియారం 12 ఘంట లయింది తన సమయోచిత బుద్ధి తనకే ఆశ్చర్యముకలిగింది ఒక గంటలో కమలను ఎంత బాగా హుషారుచేయకలిగాడు నిజా నికి మోహన లా కాలేజి విద్యార్థి అని తెలుసునుగాని అతనికి పెళ్ళి అయిందో లేదో తనకి తెలియనే తెలియదు మోహన్‌ని ఎరుగున్నారా అంటే ఆ తెలుసు అని నోట్లో వేలెట్టుకు కూర్చుంటే వాజి ముఖముతో బయటకు రావలసి వచ్చేది ఓ తెలియకేం అని దబాయించి కథ అల్లాడు ఉక్కిరిబిక్కి రయింది నవ్వలేక కమల శర్మ అంటే సామాన్యుడా !

నాలుగు రోజులయిన తర్వాత శర్మ ఉత్సాహంతో కళా సాగరం ఆఫీసుకు వచ్చాడు బల్లమీద ఒక వివాహఆహ్వానం ఉంది ఈ వివాహ ఆహ్వాన పత్రికలు కుప్ప తిప్పలుగా వచ్చి అతని మనస్సును పాడుచేస్తున్నాయి ఎన్ని వివాహాలకని వెళ్ళటం ఊ అని అవతల గిరవాటు వేశాడు పోనీ ఎవరిదో వివాహమని కుతూహలం కొద్ది పత్రిక విప్పి చూశాడు

ఛీ ఛీ అని అప్రయత్నంగా అతని నోటనుంచి వెలు వడింది

కమలా మోహన్ వివాహమునకు ఆహ్వానము

---